# నెల్లూరు జిల్లాలో గోపాలురెడ్డిగారి సంచారం

———

### నాయుడుపేట

అనకోన్న ప్రకారం రాఘవయ్య, నారాయణ రావు గారలు రాలేదు. గోపాలురెడ్డి గారుమాత్రం నెల 21 తేదివచ్చారు. సా॥ 6 గం॥కుసభ. చాలా మంది వచ్చారు. వర్తకులతో పేదలకు సరీనుగా ఆహారపదార్థాలు అమ్మేందుకు కావాలసినగూర్చి మాట్లాడారు. సభలో కాంగ్రెసుఆదేశం, శాంతిదళ నిర్మాణం మున్నగువిషయములగూర్చి మాట్లాడిరి. రెడ్డిగారికి స్పెషలాఫీసరు చంద్రారెడ్డిగారు టీ యిచ్చి సత్కరించిరి.

### కందుకూరు

28 తేది జిల్లాబోర్డు మెంబర్లతో గోపాలు రెడ్డిగారు సంప్రతించారు. సా॥ పెరుమాళ్ల నాయుడు గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. దానిలో గోపాలురెడ్డిగారు కాంగ్రెసు ఆదేశం, హిందుమహమ్మదీయ ఐక్యత, శాంతిదళ నిర్మాణ ఆవసరము, పేదలకు సరీను అంగళ్లు తెరచుటగూర్చి మాట్లాడిరి. సర్దార్ హనుమారెడ్డి గారుగూడ మాట్లాడిరి.

### కనిగిరి

1 తేది కనిగిరిముకాం. ముందుగా వర్తకులతో సంప్రతించారు. సా॥ పెరుమాళ్ల నాయుడుగారి అధ్యక్షతక్రింద సభ. సామాన్యజనంకంటే కొంచెం ఎక్కువశుద్ధి అయినవారువచ్చారు. గోపాలు రెడ్డిగారు కాంగ్రెసుఆదేశం, కాంగ్రెసు సభ్యులనుచేర్పుట మున్నగువిషయాలపై మాట్లాడిరి.

### పొదిలి.

2 తేది ఉదయం పొదిలిలో ముకాం. ఉదయమే వర్తకులు, మాకినేని మున్నగువారితో సంప్రతించిరి. సా॥ 3 గం॥కు సభ. నాయుడు గారే అధ్యక్షులు. వెంకటేశ్వరరావుగారి ప్రశ్నలకు రెడ్డిగారి సదుత్తరములిచ్చిరి.

పెరుమాళ్ల నాయుడుగారి పుట్టినదినం ఫాల్గుణ శుద్ధ పున్నమ. అంటే ఈదినమన్నమాట. నాయుడుగారికి 56 సం॥ పూర్తియయి 57 ప్రవేశమైంది. కావున నాయుడుగారి పుట్టినదినపండుగ పొదిల్లో జరుపుకొని, సాయంత్రం మునగపాడు వెళ్లిరి.

### మునగపాడు.

పొదిలికి 12 మైళ్లు. రాత్రి 10 గం॥కు సభ. జనం బాగా సమావేశమైనారు. నాయుడుగారే అధ్యక్షులు. ఈసభలో గోపాలురెడ్డిగారు, మన్నేపల్లి, పింగళి, పంచాగ్నులశర్మ గారలుకూడా మాట్లాడిరి.

### దరిశి.

రాత్రి పెద్దబండిలో మునగపాడునుండి బైలుదేరి 3 తేది తెల్లవారేసరికి అడ్డదారిన దర్శికి చేరుకున్నారు. అచ్చట సభలేదు. వర్తకులతో మాట్లాడిరి. అప్పన్న, మహానందిగారలు ఇక్కడ కలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనానికి పొట్లపాడు—

### పొట్లపాడు.

భోజనానంతరం 4.30 గం॥కు మీటింగు. నాధ్యక్షులు, రెడ్డిగారు, అప్పన్న ఉపన్యసించారు.

### కురిచేడు.

రాత్రి 7 గం॥కు పెరుమాళ్ళనాయుడుగారి అధ్యక్షతన సభ. ఉద్దండ మున్సి గోపాలయ్యగారు ఉద్దండ పద్యాలతో సత్కరించారు. సభలో అధ్యక్షులు, గోపాలురెడ్డిగారు, అప్పన్న, పింగళి ఉపన్యసించారు. రాత్రి కురిచేడులో ఉండి మరు ఉదయమే ఒంగోలు వెళ్లిరి.

———

విడుదల :: 4-4-42




డిస్ట్రిబ్యూటర్లు:
సెలెక్టు పిక్చర్సు సర్క్యూట్,
బెంగుళూరు - బెజవాడ,
సెలెక్టు థియేటర్సు - హైదరాబాదు.

# క్రొత్తపన్నులు

———

ఈసారి కేంద్రప్రభుత్వంలో 47 కోట్లు లోటు వస్తున్నందున యీక్రింది క్రొత్త పన్నులు విధించుటకు ప్రభుత్వంవారు తీర్మానించారు.

పెయ్యి మొదలు 2000 వరకు వచ్చేఆదాయంలో మొదటి 750 మినహాయించి మిగిలినదాని మీద రూపాయికి ఒక అణా చొప్పున వసూలు చేయబడును. ఈవిధంగా పన్ను చెల్లించవలసినవారు పన్నుకు 1¼ రెట్లు డబ్బు ముందుగానే డిఫెన్సు సేవింగ్సుబ్యాంకు అకౌంటులోవేస్తే, పన్ను చెల్లించ నవసరంవుండదు. యీడిపాజిట్ డబ్బు యుద్ధానంతరంవరకు వాపసురాదు. డిపాజిట్ మీద నూటికి రు 2½ వడ్డీ ఇవ్వబడును. రు 1500 నుండి రు 5000 వరకు రూపాయికి అర్ధణా, తర్వాత రు 5000 లకు రూపాయి 1 కి మూడు కానులు, తర్వాత రు 5000 మీద రు 1 కి 0-1-2 రు 15000 ఆదాయంపోగా మిగిలిన మొత్తం మీద రు 1 కి అణాకానిచొప్పున విధింపబడును. కార్డుధర పెరగలేదు. కవరు రు 0-1-6 కు పెరిగింది. టెలిగ్రాం రు 0-10-0 నుండి రు 0-12-0 లకు పెరిగింది. ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం రు 1-4-0 నుండి రు 1-8-0 కు, ట్రంకు టెలిఫోన్ కాల్సు రుసుం 100 కి 10 నుం॥ 20 వంతులకు పెరిగింది.

### వార్తా పత్రికలు.

10 తులాలు మించనివాటికి కాణి.

10 కి మించి 20 కి మించనివానికి అర్ధణా.

ఒకేతేది పత్రికలు రెండుమూడున్న 10 తులాలకు మించనంతవరకు అర్ధణా. ప్యాకెట్టు 10 తు॥ మించితే ప్రతి 5 తులకు ఒక కాణి.

———

### ఉపసంహారం.

కందుకూరునుండి గోపాలురెడ్డి, పెరుమాళ్ళనాయుడు, మన్నేపల్లి హనుమంతరావు గార్లతో బైలుదేరిరి. అన్నిచోట్ల మంచి ఆదరణ; సభలు జరిగాయి. పొదిలినుండి పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ, పింగళి వెంకటసుబ్బయ్య గారలుకూడా బైలుదేరిరి. మునగపాడునుండి శర్మ వెనక్కు వచ్చాడు. పింగళి చివర, కురిచేడువరకుగూడా వున్నాడు. ఎండవల్లతో దర్శిప్రాంతం బాధపడు గురప్పనాయుడుగారి విశ్రాంతిమాత్రం లేదు. రెడ్డిగారు సంచారం ముగించుకొని 4 తేది రాత్రి నెల్లూరు చేరిరి. —మా. వి.

———

# పంచాయతిబిల్లు కమిటి

### రైతుసంఘానికి ప్రాతినిధ్యముండాలి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేగిరెడ్డి రామిరెడ్డిగారీ క్రింది విధముగా వ్రాస్తున్నారు.

"పంచాయతీబిల్లు సవరణలను, సరిచూచుటకు రెవిన్యూ అధికారులతో కూడిన ఒక కమిటీని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించబోవుటు సబబుగా వుంది.

ఈబిల్లు విషయంగా, రాష్ట్రమంతటా రైతు సంఘాలు తీవ్ర ఆందోళన చేసినవి. ఆకమిటీలో రైతులకూలీల అవసరాలను, కోర్కెలు చెప్పటకూ వర్ణించుటకూ రైతుసంఘ ప్రతినిధి వుండాలి. ఇది న్యాయమైన కోరిక. ఈ పని ప్రభుత్వం చేస్తుందనే ఆశిస్తున్నా."

———

చర్మరక్షక

సమస్త చర్మవ్యాధులకు వాడుడు.

చర్మరక్షకడిపో,

కామాక్షీనగరము - నెల్లూరు.

చలనచిత్రాలు

# 'దేవత'లో లక్ష్మి

## దేవతే

వి. మల్లికార్జునము బి. ఏ.

ఒక చిత్రము మంచిదా, చెడ్డదా అని నిర్ణయించడానికి దాని కథావస్తువు కాదు, ఓగా అని నిర్ణయించాలి. చిత్రం చూచిన తర్వాత మనలో కలిగే భావాలనుబట్టి చిత్రపు మంచిచెడ్డలను గమనించవచ్చును. మంచి చిత్రమయితే మనలో ఉచ్ఛమైన కామోద్రేకాన్ని కలిగించక, లేదా జీవితం దుర్భరమని నిరాశ కలిగించకుండా, భావాలు మనకు జీవితోత్సాహాన్ని కలిగించాలి. అట్టి భావాలు సహజంగా, మనోరంజకంగా, మనోహరంగా వుండాలి. ఇక కథావస్తువు సులభగ్రాహ్యంగా వుండాలి. ఆరటిపండు చేతిలో వలిచిపెట్టినట్లు కథ సులభంగా అర్థంకావాలి. ఇది యిలా ఎందుకు కాకూడదు, ఎందుకు కావాలి అని మనలో సంశయాలు పొడమకూడదు. ఒక గ్రంథాన్ని చదివేటప్పుడు అవగాహన చేసుకోలేకపోతే ఒకటికి నాలుగుసార్లు చదివి అర్థం చేసుకొంటాము. నాటకాలల్లో "Once more" అని అనిపిస్తాము. సినిమాచిత్రం అలాంటిదికాదు. అందలికథ ఒక్కసారిగా అనాయాసంగా అర్థంకావాలి. వ్యాఖ్యానానికి తావునియ్యకూడదు.

చిత్రపుకథలో సంఘటనలు, పాత్రలు ప్రదర్శిస్తున్నప్పుడు యదార్థంగా మనజీవితంలో జరుగుతున్నట్టు ఆ పాత్రలతోబాటు మనము తన్మయులమై పోవాలి. అందలి పాత్రల జీవితాలు మన జీవితాలేనని మనకు నిరూపించాలి. అది ఒక గొప్ప జీవితసత్యాన్ని ప్రబోధం చేయాలి. అట్టి సత్యం సర్వసామాన్యం కావొచ్చు. అందలి గుణాగుణములు సర్వమానవ సౌభాగ్యానికి తోడ్పడి మానవజీవితాల్లో నూతన చైతన్యాన్ని కలుగచెయ్యాలి.

వీటికి తగినట్టు కంటికి, చెవికి ఆనందాన్ని కలిగించాలి. ఇవి ముఖ్యంగా ఫోటోగ్రఫీ, సౌండు రికార్డింగులవల్ల కలుగుతవి. వీటి ప్రదర్శనంలో మనస్సుకు శాంతి, హాయి, పారశ్యమూ, మాధుర్యము, మార్దవము లేకపోతే చిత్రం రాణించదు. ఇట్టివిలేకపోతే కథ ఎంతబాగున్నా మనోరంజకంగావున్నా ప్రేక్షకులు సంతోషించరు. పైగా ఆటమధ్యలో విసుపుతో లేచిపోతారు.

ఇవన్నీ వాహినివారిచిత్రాల్లో మూర్తీభవించాయి. వారి చిత్రాలు కళాకళ్యకు భూషణాలు. ఈచిత్రాల్లోని కథావస్తువు అల్లిక ఉత్తమశ్రేణికి చెందింది. ప్రేక్షకుల భావనారాన్ని గిల్లున తిప్పివేసి యెక్కడికో తీసికొనిపోయి వదిలేస్తవి.

ఇక దేవతచిత్రాన్ని తీసికొందాము. లక్ష్మి ఒక పనికత్తె. మంగమ్మ-సీతమ్మ ఆమెయందు అపారవాత్సల్యాన్ని చూపుతారు. ఆమె మంచికుటుంబానికి చెందింది. ఆమెలో గభీరత, సరళభావము, సహనభావము మేళవించాయి. తెలుసుకలిగిన మనోవికారం లక్ష్మికి తెలియదు. ఆమనోవికారం మాన్పుకోడానికి ప్రయత్నించాడు. లాభంలేకపోయింది. అతనివివేకము పశుత్వానికి బానిసఅయింది. లక్ష్మి సౌందర్యము అతన్ని ఆకర్షించింది. ఇది ప్రేమానుబంధం కాదు. మానవపశుత్వము ఆమె అమూల్యమైన శీలాన్ని, పాతివ్రత్యాన్ని అపహరించేశాడు. ఆమె పాటల భూషణాలను దొంగిలించాడు. 'నాంధకారసహసనుండానా' లేగాక, పాపపరిహారంకోసం పరితపించేదు. అతని అంతరాత్మ ఆమె సుద్యా సానికి ప్రబోధించింది. అప్రయత్నంగా, హఠాత్తుగా లభించిన అన్యాయాన్ని ప్రాంగుకొని ఆతని వాగ్దానంతో తృప్తిచెందింది. దుఃఖం మరిచిపోయింది. అంతటిలో ఆమెకష్టాలు గట్టెక్కలేదు. వినులను వేణు పెళ్లాడేతాడని తెలియగానే ఆమె కూలిపోయింది. 'మోసకారి కాముదానలమాటలు నీటిమూటలో' నా అని అనుకున్న



"సత్యభామలో" సత్య – పుష్పవల్లి

ది. వేణు తనమాటను నిలబెట్టుకోలేక పోయాడు. ఇంకెవరినైనా డబ్బుతీసికొని పెళ్ళాడమన్నాడు. తుచ్ఛమైన డబ్బుకాసించనని, తన శీలాన్ని మొదట అపహరించిన మొగవాడే తన నాథుడన్నది. వేణు నిర్ఘాంతుడైనాడు. ఇక వేరేదరిలేదని తండ్రివద్దకు వెళ్ళిపోయింది. అక్కడైనా సుఖంగా కాలయాపన చెయ్యడానికి నోచలేదు. తాను గర్భిణి. తండ్రి ఎంతగ్రాగుబోతైనా దీన్ని సహించలేక పోయాడు. యిక ఆయనగౌరవం దక్కించడానికి అపూరుపదిలి బయలుదేరింది. రజ్జువిసాగ్ని జలములతో ప్రాణత్యాగమా లేక చిత్రకేమించిన ఆనందం వేరేకలదా అనే సమస్య ఎదుర్కొన్నది. ప్రాణత్యాగము ఒప్పిందికాదు. హరిదాసు పజ్జచేరడం ఆ పదిరోజులు పురుడుపోసుకొని కుదుటబడటమే తరువాత, హరిదాసు బహిష్కరింపబడటము, ఈమె హరిదాసు ఇంటినుండి బహిష్కరింపబడుట జరిగాయి. కూలిపాలి చేసికొని జీవిస్తామంటే ఆమె రూపలావణ్యాలే ఆమెకు శత్రువులయ్యాయి. సౌశీల్యాన్ని అమ్మకోనేవుంటే ఏ కం 5 రు ఇంట్లో హంసతూలికా తల్పాలపై సోలలాడేదో! ఇంతలో పసివాడికి వ్యాధి. ఔషధానికి ఉచితచికిత్స కాస్పత్రముతేదుకాబోలు! పదియారూపాయలు కావల్సివచ్చినయి. వాణ్ణి రక్షించాలనే సంకల్పం. అడిగి అప్పుపుట్టదు. ... 5 రు యిస్తే ... ము. ఏచ్చిరి. దాని పరితలుస్తుందాకి ... కార్యము. అందుకే తగినశాస్త్రి లభించిన ... తప్పనాకే. లక్ష్మికాదు, అని మరణవాఙ్మూలం ఇచ్చింది. లక్ష్మి సెరంనుంచి విముక్తఅయింది. ఈముక్కలోనే చిత్రం శుభాంతమైంది. నాథుణ్ణి కలుసుకొన్నది. వేణుకు మనోవికాసమైంది. తన అపవాదాన్ని వప్పుకొని తల్లిద్వారా భగవంతుణ్ణి క్షమాపణ వేడాడు.

లక్ష్మి- దేవతే! కష్టాలుపడ్డా తనకు న్యాయం చేసిన మగవాణ్ణి క్షమించింది. జీవితం దుస్సాధ్యమని త్యజించింది కాదు. కష్టజీవితాన్నే సుఖదాయకం చేసుకుంది.

వాహినివారు ఇట్టి చిత్రాన్నితీసి ధన్యులైనారు. ప్రేక్షకులు దాన్నిచూచి ఆనందించారు. నూతన వికాసాన్ని పొందారు. వాహినీవారి కళాభిరక్తి చిరస్థాయియై వెలుగుగాక

---

## తెనుగు స్టుడియో

---

పత్ని ప్రేడ్ షో 12 తేదీన చే.

★

సత్యభామ విడుదలకు ఏప్రిలు 4 తేదిముహూర్తం.

★

పోతన, భాగ్యలక్ష్మి, దీనబంధు, నారద సంసారం, సుమతి తయారవుతున్న చిత్రాలు.

★

జమీన్‌వారి బాలనాగమ్మలో డాక్టరు గోవిందరాజుల సుబ్బారావు, బళ్లేపల్లి, బందా, కాంచనమాల, పుష్పవల్లి గారలు నటిస్తున్నారు. పిక్చరు పూర్తి అయింది.

★

శోభనాచలవారి ఆంధ్రస్టుడియో బెజవాడకు మారుతుంది.

★

### ఆనెస్టురోగ్

రోహిణీవారి "ఆనెస్టు రోగ్" ఏ ప్రకటన లేకుండానే విడుదలచేశారు. చివరకు పత్రికారచయితల ముఖానికైనా చూపలేదు. ఈ పిక్చర్‌లోనైనా రెడ్డిగారికృషి విజయవంతమైతే సంతోషిస్తాము.

★

వై. వి. రావు, కాంతామణి నటించిన పాటి గ్రీ కస్సవేపుల్ గా వుండట.

★

### సుమతి

వైవసంఘటనలు విమర్శాతీతములు.

యెందక నెన్నెరుగని ఆకలి, జేయిని చేయి చాచి యెరుగని సౌజన్యవతి, మిడిమిడికాలే ఎండలలో, గడగడవడకూ కుష్ఠరోగిఅంటూ తానాడుతుంది, ఇదంతా నిర్దయుడగు కుష్ఠువెందిన యజమానిని యెడబలగల పతిభక్తి ఫలితమిది.

యీవారంలో తిరువణ్ణామలైలో యీచిత్రం తీయబడింది. కె. నాగభూషణం, జి. ఆర్. రావు గార్ల డైరక్షనలో జమినిస్టుడియోలో తయారౌతూంది.

ఐ. వి. రావు,
పబ్లిసిటీ ఆఫీసరు


# నెల్లూరు
# వినాయక హాలులో
# దేవత

★

5-వ తేదినుండి రెండవ వారం

దినానికి 3 ఆటలు

సా॥ 3 గం॥, 6-45, 10-0

అద్భుతమైన ఫోటోగ్రఫీ
విస్పష్టమైన శబ్దము
మధురమైన గానము
అనన్యమైన నటన
ఈచిత్రంలో మీకు ఆనందాన్ని చేస్తవి.

వేలకొలది చూచి దేవతలాంటి చిత్రం లేదంటున్నారు. మీరు చూడండి.

ఎందుకు అమూల్య తరుణాన్ని పోగొట్టుకొంటారు?

కుమారి, సూర్యకుమారి, రాజరత్నం, నాగయ్యగారలు నటించిన చిత్రరాజం.

నిర్మాతలు :- వాహిని పిక్చర్సు, మద్రాసు.


Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandavari St, Nellore